మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



అవార్డు అందుకుంటున్న లయన్ నటరాజ్

# లయన్ నటరాజ్‌కు జాతీయ అవార్డు

**- ఒడిశాలో జాతీయ సదస్సులో ప్రధానం - తెలంగాణ నుంచి నటరాజుకు అందజేత**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 8, ప్రభాతవార్త :** అత్యధిక సార్లు రక్త దానం చేసి రక్త దాతగా పేరొందిన రెడ్ క్రాస్ ఛైర్మెన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్‌కు జాతీయ స్థాయి అవార్డు లభించింది. త్యాగ బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానంపై ఒడిషా రాష్ట్రంలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ కాన్ఫరెన్స్ ముగింపు సందర్భంగా జాతీయ స్థాయిలో అత్యధిక సార్లు రక్త దానం చేసి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన రెడ్ క్రాస్ ఛైర్మెన్ లయన్ నటరాజ్ కు జాతీయ అవార్డును ప్రదానం చేశారు. సంబల్ పూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ బిదు భూషణ్ మిశ్రా, ప్రొఫెసర్ బబా గ్రాహీరథ్ ,త్యాగ ఆర్గనైజేషన్ అధ్యక్షులు దుర్గా ఫాదిల చేతుల మీదుగా నటరాజ అవార్డు అందుకున్నారు. వర్క్ షాపునకు దేశంలోని 15రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, నేపాల్, ఇండోనేషియా, శ్రీలంక, మారిషిస్, ఇథియోపియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులుగా హాజరు కాగా తెలుగు రాష్ట్రాల నుంచి లయన్ నటరాజ్ పాల్గొన్నారు. అత్యధిక సార్లు రక్త దానం చేయడం తో పాటు గత ఏడాది రాష్ట్ర పతి నుంచి అవార్డు అందుకున్న నేపథ్యంలో త్యాగ ఆర్గనైజేషన్ నటరాజ్ సేవలను గుర్తించి జాతీయ కాన్ఫరెన్స్ కు ఆహ్వానించి రెండు రోజులు జరిగే కాన్ఫరెన్స్ అనంతరం జాతీయ స్థాయి అత్యధిక సార్లు రక్త దానం చేశారు. రక్త దాతగా జాతీయ స్థాయి అవార్డు అందుకున్న లయన్ నటరాజ్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## హామీలు అమలు చేయకుండా

# సంబురాలా.. విడ్డూరం..

**- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి**



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**కల్వకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి అమలు కానీ హామీలను గుప్పించి ప్రభుత్వంలోకి వచ్చిందని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి యేడాది కాలం గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విజయోత్సవ సంబురాలు నిర్వహించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అధ్యక్షతన ద్విచక్ర వాహన ర్యాలీని స్థానిక హైదార బాదు చౌరస్తా నుంచి ప్రధాన చౌరస్తాల మీదుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వరకు నిర్వహించారు. ఈసందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను ఏడాది పూర్తి అయిన ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని, 6 అబద్ధాలు.. 66 మోసాలను ఎండగడుతూ, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందకు ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్కటి నిజమైన లబ్దిదారులకు అందలేదు అని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ అంటూ హైదరాబాద్‌లో పేద మధ్యతరగతి కుటుంబాల ఇండ్లను కూల్చిన ఘనత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇదేనా పేదా ప్రజలకు మీరు అందించిన సంక్షేమమని ప్రశ్నించారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల, స్థానిక బిజెపి పార్టీ నాయకులు, అభిమానులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరస్తుల్లో బంధన్ బ్యాంక్ మేనేజరు

- సైబర్ నేరగాళ్ల ఆటకట్టు
- జడ్చర్ల మీడియాకు వివరాలు వెల్లడించిన ఎస్పీ జానకీ
- కేసును చేధించిన జడ్చర్ల పోలీసులకు అభినందన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 8, ప్రభాతవార్త :** సైబర్ నేరాలకు పాల్పడుతూ వాట్సాప్ లింక్ ద్వారా ప్రజల ఖాతాల్లో నుండి లక్షలు దోపిడీ చేస్తున్న ముఠాను పట్టుకొని రిమాండ్ కు తరలించిన మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. ఈమేరకు ఆదివారం జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో ఆమె మీడియాకు వివరాలు వెల్లడించారు. జడ్చర్ల రూరల్ పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ డిఎస్పి సుదర్శన్ రెడ్డి సిఐ గోపాల్ జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ ఎస్సై శివానంద్ గౌడ్ చంద్రమోహన్‌రావుతో కలిసి ఎస్పీ వివరాలు తెలిపారు. గత కొంతకాలంగా అమాయకుల ఖాతాలో నుండి డబ్బులు కాజేస్తున్న సైబర్ నేరగాళ్లను మీడియా ముందు ప్రవేశపెట్టారు. జడ్చర్ల పట్టణం బాబి స్ట్రీట్ కాలనీకి చెందిన సునీల్ జవహర్ గత ఏడు నెలల క్రితం తన మొబైల్ కు పలు వెబ్సైట్ల ద్వారా లింకులు రావడంతో వాటిని ఓపెన్ చేయడంతో సుమారు 36 లక్షల 20 వేల రూపాయలను తన ఖాతా నుండి సైబర్ నేరగాళ్లు డబ్బులు మాయం చేశారు. దీంతో సదరు బాధితుడు జడ్చర్ల పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసిన పోలీసులు సైబర్ క్రైమ్ సెక్యూరిటీ సహాయంతో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సిద్దిపేట ప్రాంతం బంధన్ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తున్న వల్లోజు శిరీష్ కుమార్ తన బ్యాంకులో ఖాతాదారుడి గా ఉన్న సయ్యద్ ముస్తఫాను నమ్మించి నీ ఖాతాకు సైబర్ క్రైమ్ నుండి కమిషన్ వస్తుందని నీ ఖాతాను సైబర్ క్రైమ్ కు వాడుకుంటామని నచ్చచెప్పడంతో ఎట్టకేలకు వారితో కలిసి సైబర్ క్రైమ్ కు తెర లేపారు. వారికి తోడు మరో ఇద్దరు నిందితులు అబ్దుల్ ఫహాద్, మహమ్మద్ సమీర్ లు కూడా తోడవడంతో నలుగురు కలిసి బంధన్ బ్యాంకులో ఉన్న ఖాతాదారులతోపాటు మరికొందరు ఖాతాదారులకు వివిధ వెబ్సైట్ల ద్వారా లింకులు పంపి అమాయకుల అకౌంట్లో నుండి డబ్బులు కాజేయడం వీరు పనిగా పెట్టుకున్నారు. అందులో భాగంగానే జడ్చర్లకు చెందిన సునీల్ జవహర్ ఖాతా నుండి గత ఏప్రిల్ మాసంలో 36 లక్షల ఇరవై వేలకు పైగా డబ్బులు కాళీ చేసినట్లు పోలీసులు గుర్తించి బ్యాంకు మేనేజర్ వల్లోజు శిరీష్ కుమార్ తో పాటు అబ్దుల్ ఫహాద్, సయ్యద్ ముస్తఫా లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మరో నిందితుడు సయ్యద్ సమీర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొట్టమొదటి సైబర్ క్రైమ్ చేదించడం పట్ల జిల్లా ఎస్పీ సైబర్ క్రైమ్ డిఎస్పి సుదర్శన్ రెడ్డి సిఐ గోపాల్ జడ్చర్ల పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు.

## పలు అభివృద్ధి పనులకు

# శంకుస్థాపనలు : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**ఊర్కొండ, డిసెంబరు 08 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తూ కొత్త శోభను సంతరించుకుంటున్నాయని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం కాంగ్రెస్ అని, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెట్టి గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం - మిగతా4లో..

## కాలుష్య కోరల్లో..



# కొండేరు, జింకలపల్లి

సొంత ఊరిలో పరిశ్రమలు నెలకొల్పితే చదువుకున్న యువతకు ఉద్యోగాలు, భూములకు మంచి ధరలు ఉంటాయని ఆశించి పరిశ్రమ ఏర్పాటుకు రైతులు భూములు ఇచ్చారు..కానీ కంపెనీ ఏర్పాటు వల్ల ఏటేటా కంపెనీ నుండి వెలువడే వాయు కాలుష్యం, పరిశ్రమ నుండి వచ్చే కలుషిత నీటి వల్ల పంట పొలాలు పాడవుతున్నాయని కంపెనీ పక్కన సాగు చేసిన పంటలు వాయు కాలుష్యం, కలుషిత నీటి వల్ల దిగుబడి వచ్చే అవకాశం లేదని పంటలు వేసుకోలేక బీడు భూములుగా మార్చుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు.

- ఇటిక్యాల, డిసెంబరు 8 ప్రభాతవార్త



కంపెనీ ద్వారా వచ్చే పొలాలలోకి వదిలిన కలుషిత నీరు

- ప్రజలకు శాపంగా మారిన ఎన్.ఎస్.ఎస్. కంపెనీ కాలుష్యం
- సాగు తరహాలో భూమిలోకి కలుషితనీరు
- చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు
- కలుషిత నీటిని అరికట్టాలని ప్రజల డిమాండ్

మండలంలోని కొండేరు, జింకలపల్లి గ్రామాల రెవెన్యూ శివారు సమీపంలో 15 సంవత్సరాల క్రితం మొక్కజొన్న పిండి, స్టార్చ్ తయారీ, అలాగే వరి, పల్లి పొట్టుతో విద్యుత్ ఉత్పత్తి చేసే (ఎన్ఎస్ఎస్) కంపెనీ ఏర్పాటు చేశారు. ఆ కంపెనీలలో మొక్కజొన్న పిండి తయారు చేసే పరిశ్రమకు వాడే వ్యర్థ కలుషిత నీటిని బయటకు వదులుతుండగా ఆ కలుషిత నీటి వల్ల అలాగే వాయు కాలుష్యం వల్ల మండల పరిధిలోని జింకలపల్లి, కొండేరు. షేక్‌పల్లి, పుటాన్ దొడ్డి, పొగాకు కంపెనీ స్టేజి, సాస నూల్, మునగాల తదితర గ్రామాలలోకి వాయు కాలుష్యం చేరుతుండడంతో దుర్వాసన వెదజల్లుతుండగా గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు అనారోగ్యాలకు గురవుతూ - మిగతా4లో..

### భూమున్నా లాభం లేదు..



కంపెనీ సమీపంలో ఉన్న మా భూములు ఎందుకు పనికిరాకుండా పోయాయి. లీజుకు కూడా తీసుకోకుండా వృధాగా ఉన్నాయి. గతంలో పంటలు వేసిన పంట పొలాలలోకి కూలీలు వచ్చి కొంతసేపు పనులు చేసి దుర్వాసనకు వెళ్లిపోయేవారు. గతంలో లీజుకు తీసుకున్న సక్రమంగా లీజు డబ్బులు కూడా కంపెనీ వారు ఇవ్వలేదు. భూమి ఉన్న లాభం లేకుండా పోయింది.

**- రాముడు, రైతు, కొండేరు**

### ఆవులు గొర్రెలు చనిపోతున్నాయం..



ఈ కంపెనీ ఏర్పాటు వల్ల వాయుకాలుష్యం. కలుషిత నీటి వల్ల దుర్వాసన వెదజల్లుతూ కలుషిత నీటి వల్ల ఇప్పటికే ఆవులు. గొర్రెలు. బర్రెలు. చేపలు చనిపోయాయి. అలాగే పక్కనున్న భూముల్లో పంటలు వేయక ఇదేమని అడిగితే యాజమాన్యం మా పైన కేసులు పెడుతామని బెదిరిస్తున్నారు. లచ్చమ్మ చెరువులోకి కూడా కలుషిత నీరు చేరుతుంది. మా సొంత భూమిలో కూడా అక్రమంగా కలుషిత నీటిని విడుదల చేస్తున్నారు. 5 ఎకరాల భూమిలో పంటలు వేసుకోలేక ఉన్నాం.

**- బీచుపల్లి, కొండేరు గ్రామ రైతు**

### అనారోగ్యం పాలవుతున్నాం..



20 సంవత్సరాల క్రితం ఎస్ఎంఎస్ కంపెనీ ఏర్పాటు చేశారు. ఆ కంపెనీ వల్ల విషవాయువులను బయటకు వదులుతుండగా వాయు కాలుష్యం. కలుషిత నీటిని పీల్చుకొని అనారోగ్యాలకు గురవుతున్నాం. పంటలు పండించుకునే పొలాలను దాదాపు 70ఎకరాలను లీజుకు తీసుకొని పొలంలోకి కలిసి నీటిని వదులుతూ తర్వాత ట్రాక్టర్లతో దున్నుతూ మరోసారి కలుషిత నీటిని వదులుతున్నారు. లచ్చమ్మ చెరువు ద్వారా షేక్‌పల్లి వాగు ద్వారా కృష్ణానదిలోకి కలుషిత నీరు చేరుతుంది. అదేవిధంగా ఇలాంటి విషయాలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ద్వారా జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశాం.

**- వీరు బాబు, రైతు, కొండేరు**

## రైతులను నట్టేట

# ముంచిన కాంగ్రెస్

**- మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్**

**- హన్వాడలో వరి కొనుగోలు కేంద్రం పరిశీలన**



రైతులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం హన్వాడ మండలం కిష్టంపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. పండించిన పంటకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేయలేదని అన్నారు. వాతావరణ మార్పులతో వర్షాలు పడుతాయని ఆందోళనలో రైతులు ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. రైతులకు ఇప్పటికి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. పంటకు పెట్టుబడి సహాయం కింద కనీసం రైతు భరోసా ఇవ్వలేదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. సకాలంలో రైతు బంధు,రుణాలు మాఫీ చేసి కెసిఆర్ గారు ఆదుకున్నారని తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం..

- ప్రగతి భవన్ ముళ్లకంచెలు తొలగించాం
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- వనపర్తి జిల్లాలో రూ.136కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎంపీ మల్లురవి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 8 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం జరిగిందని ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వనపర్తి జిల్లాలో రూ. 136 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. మొదట పెద్దమందడి మండల కేంద్రం నుండి జాతీయ రహదారి 44 కు వెళ్లే మోజర్ల వద్ద 3/02 కి.మీ వద్ద రూ. 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. వనపర్తి పట్టణానికి తాగునీరు అందించేందుకు రూ.కోటి 76 లక్షల వ్యయంతో 5 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పట్టణంలోని 5, 18, 19, 20, 21 వ వార్డుల్లో రూ. 50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సి.సి. రోడ్ల నిర్మాణానికి ఇందిరా కాలనీలో శంకుస్థాపన చేశారు.అనంతరం బుడగ జంగాల కాలనీలో రూ.70కోట్ల అంచనా వ్యయంతో అమృత్ 2.0 పథకం కింద వనపర్తి పట్టణానికి నీటి సరఫరా అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మర్రికుంట మెడికల్ కళాశాల పక్కన రూ.4 కోట్లతో నూతనంగా మహిళా ఉద్యోగుల వసతి గృహ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. మెడికల్ కాలేజ్ పక్కన రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.కోటి 10లక్షల వ్యయంతో పట్టణంలోని గ్రంథాలయం పై అంతస్తు భవన నిర్మాణము,మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రంథాలయ కార్యాలయంలో జూపల్లి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అమర వీరులు, ప్రజలు ఏ లక్ష్యం కోసం అయితే తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యము గత పది సంవత్సరాల్లో నెరవేరలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దర్శన భాగ్యం ఎవరికి కలిగేది కాదని తెలిపారు.ప్రగతి భవన్ కు ముళ్ళకంచెలు తొలగించి ఎవరైనా సరే ముఖ్యమంత్రితో కలిసే అవకాశాన్ని కల్పించామన్నారు. పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ ఈరోజు వనపర్తి జిల్లాలో రూ. 136 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 21న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో దాదాపు రూ.200కోట్ల యం.ఎస్.యం.ఈ. రుణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు మెగా రుణమేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కపిలవాయి దిలీప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని - మిగతా4లో..

# భూత్పూర్‌లో ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్టాపనలు

**- నాభిశిల ప్రతిష్ట,ధ్వజ స్తంభారోహణలు.. - హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్,మాజీ ఎమ్మెల్యే ఆల**



భూత్పూర్‌లో కొలువుదీరిన గ్రామదేవత పోచమ్మతల్లి



శ్రీమునిరంగస్వామి ఆలయం వద్ద ప్రతిష్టించే ధ్వజస్తంభానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,డిసెంబరు 8,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామదేవతల ప్రతిష్టాపనలు స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయా ఆలయాల నిర్వహకులు,భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో కొలువుదీరిన గ్రామదేవతలైన పోచమ్మ,కోటమైసమ్మ,కర్రెమ్మ,పోతరాజు,నాభిశిలలకు వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే వేదమంత్రోచ్ఛరణల మధ్య పతిష్టాపనలు జరిగాయి. శ్రీఅంజనేయస్వామి,శ్రీమునిరంగస్వామి ఆలయాల వద్ద అసంఖ్యాక భక్తులు,జనాల కరతాళ ధ్వనుల నడుమ ధ్వజ స్తంభారోహణలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం తెల్లవారుజామునే గ్రామదేవత పోచమ్మతల్లి నూతన విగ్రహం నూతన ఆలయంలో మంగళకర వాయిద్యాలు,వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్టించారు.అమ్మవారి ముందరే అమ్మవారి సోదరుడైన పోతరాజు విగ్రహాన్ని ప్రతిష్టించారు.అనంతరం పట్టణ కేంద్రంలో కొలువుదీరిన శ్రీఅంజనేయస్వామి ఆలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభాన్ని నవరత్నాలు,నవధాన్యాల,అక్షితలతో ఆర్భాటాల నడుమ ధ్వజ స్తంభాలను ప్రతిష్టించారు.స్వామి ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన నాభి శిల (బొడ్రాయి)ని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. శ్రీమునిరంగస్వామి ఆలయం వద్ద ధ్వజ స్తంభ ప్రతిష్టాపనకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ముఖ్య అతిథి గా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నూతనంగా ప్రతిష్టించిన - మిగతా4లో..

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే


సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధి దారులకు అందిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల, డిసెంబరు 08 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల పట్టణానికి చెందిన వివిధ వార్డులలో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల పట్టణానికి చెందిన 33మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, పూడూరు కృష్ణ, రిజ్వాన్, బంగి సుదర్శన్ ,కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ మోబిన్, నాయకులు గోవిందు సతీష్, ధర్మ నాయుడు, గంట రమేష్, కురుమన్న, రామాంజనేయులు లక్ష్మన్న దౌలన్న, మోబిన్,అన్వర్, నాగేంద్ర యాదవ్, పవన్ యాదవ్,వీరేష్, గాంధీ శ్రీనివాస్ యాదవ్, గువ్వల గోపాల్, కిరణ్, ఫయాజ్, నరేందర్ రెడ్డి, ఫయాజ్, బాలాజీ, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిషన్ భగీరథ తాగునీటికి అంతరాయం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరఫరా అయ్యే గ్రామాలకు పైప్ లైన్‌ల లీకేజీ కారణంగా మరమ్మత్తుల నిమిత్తం నేడు తేది 09 122024 రోజు సాయంత్రం 6:00గంటల నుండి 10122024 సాయంత్రం 6:00 గం.ల వరకు మొత్తం 24గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ పుట్టా వెంకటరెడ్డి మహబూబ్‌నగర్ తెలిపారు.ఎందుకు అనగా మరికల్ నుండి నారాయణపేట పోయేదారిలో కొత్త తండా దగ్గర మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నదునా లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుంది. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరఫరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరఫరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ ఆసెంబ్లీ నియోజకవర్గాలలోని (దేవర్‌కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, ధన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ మరియు నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరఫరా ఉండదు కావున ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


పుంజనూరు ఆంజనేయులు

**మాగనూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :** డిసెంబర్ 10న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు పిలుపునివ్వడం జరిగింది. మాగనూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు రెండు సంవత్సరములుగా పెండింగ్‌లో ఉన్నా లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాలకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఈ అసెంబ్లీ సమావేశంలోనే నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ.డిసెంబర్ 10న చలో హైదరాబాదును విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పారితోషికం పేరుతో ఆషాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు కనీస వేతనం పెరుగుతున్న ధరలు కనుగుణంగా 18 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## హెచ్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు


నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ధన్వాడ డిసెంబర్ 8 ప్రభాతవార్త :** ఈ నెల 9నుండి 11 వరకు ఆల్ ఫోర్స్ హై స్కూల్, కొత్తపల్లి కరీంనగర్ జిల్లాలో నిజామాబాద్ జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య నెట్‌బాల్ 14సంవత్సరాలలోపు బాల బాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టు తరఫున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న అశోక్ రాథోడ్, అరవింద్ నాయక్,చరణ్,రాకేష్, బాలరాజు, త్రిశాంత్, శివ, బాలకృష్ణలు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు మీరు ఎంపికల పట్ల ధన్వాడ మండల కేజి ఎఫ్ సెక్రెటరీ నరసింహారెడ్డి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ పీడి డాక్టర్ రామ్మోహన్ పీఈటి ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం


వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని శంకర కంటి వైద్య ఆసుపత్రి హైదరాబాద్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో భాగంగా 112 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 45 మందికి శాస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అప్పుడప్పుడు దామరగిద్ద మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాల ఏర్పాటుకు సహకారం అందజేస్తున్న రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ గౌడ్ సిబ్బందికి శిబిరాలకు వచ్చిన బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ సిబ్బందితో పాటు రెయిన్బో పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

### కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కే రాజన్న


గ్రామాలలో పాదయాత్ర విజయవంతం చేయాలని ప్రచారం

**అమరచింత డిసెంబరు 8 ప్రభాతవార్త :** కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యజమాన్యం స్థానికేతరులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని ఉమ్మడి జిల్లాలో ఉన్న కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండలంలోని వివిధ గ్రామాలలో చెరుకు ల్ రైతుల పాదయాత్ర విజ యవంతం చేయాలని ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. కృష్ణవేణి చెరుకు రైతు సంఘం టన్నుకు 4250 ఇవ్వాలని అనేకమార్లు ఫ్యాక్టరీ యజమాన్యానికి వినతి పత్రాలు అందజేసిన స్పందించడం లేదని ఆయన అన్నారు. కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తకోట మండల తహశీల్దార్ కార్యాలయం నుండి వనపర్తి జిల్లా కలెక్టరేట్ వరకు చెరుకు రైతులు పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరుకు రైతులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి కార్మికులు


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** బతుకు దెరువు కోసం హైదరాబాదుకు వలస వెళ్లి ఇటీవల భవన నిర్మాణం పనులు చేస్తూ ప్రమాదవశత్తు మ్యాదరి నర్సింలు కిందపడి మృతి చెందాడు.మృతిచెందిన కుటుం బానికి తోడుగా మేమున్నామంటూ తోటి కార్మికులు ఆదివారం తమ వంతు సహాయంగా 21 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల చదువులకు సైతం సహాయం అందించడానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఎం అశోక్, సాయిరాం, జిలాల్, వెంకటయ్య,నర్సింలు,బసప్ప, శీను, కృష్ణ, బాబా, వెంకటప్ప, కాశప్ప,అనంతయ్య తోబాటు తదితరులు ఉన్నారు.

# అవార్డులు ప్రభుత్వానికైతే.. అప్పులు మాజీ సర్పంచులకా..

### కోటకొండ తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి సర్పంచుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి


మాట్లాడుతున్న జయలక్ష్మి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** రెండు సంవత్సరాల క్రితం సర్పంచులుగా ఉన్న గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల మీద ఒత్తిడితో అనేక గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు అప్పులు తెచ్చి మరి గ్రామాలను అభివృద్ధి చేశారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు మన ఊరు మనబడి స్మశాన వాటిక లాంటి పనుల కోసం అప్పులు తెచ్చి మరి పూర్తి చేశారు. రాష్ట్రంలో 70 గ్రామ పంచాయతీలకు 30 నుంచి 40 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాలి. మరికొందరు సర్పంచులకు అయితే 60 నుంచి 70 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాలి. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బిల్లులను ఆపేసింది. అప్పులు మాత్రం సర్పంచులకు మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కోటకొండ మాజీ తాజా సర్పంచ్ జయలక్ష్మి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధి చేశాం దానికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చింది. కానీ అప్పులు తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోగా పెండింగ్లో పెట్టి రెండు సంవత్సరాలు గడుస్తుంది తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టడంతోనే సరిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు బిల్లులు విడుదల చేయలేదు. దీనితో రాష్ట్రంలో కొందరు సర్పంచులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా చూస్తున్నాం. అప్పటి కెసిఆర్ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఎంబడి సర్పంచులకు బిల్లులు విడుదల చేస్తామని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటికీ తాజా మాజీ సర్పంచ్లు కు రాష్ట్రవ్యాప్తంగా వారు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్న దుస్థితి కొనసాగుతుంది. కాబట్టి దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల సంఘం ఏదైతే పిలుపునిచ్చిందో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని రేపు జిల్లా, మండలాల వ్యాప్తంగా ప్రతి ఒక్క తాజా, మాజీ సర్పంచులు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ శాఖావర్యులు సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తాజా మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కాబట్టి జిల్లా వ్యాప్తంగా ఉన్న తాజా, మాజీ సర్పంచులందరూ రేపు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ముస్లింలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

### ఎంపీ మల్లు రవికి వినతిపత్రం ఇచ్చిన గద్వాల కాంగ్రెస్ ముస్లిం నాయకులు


ఎంపీ మల్లు రవికి వినతిపత్రం ఇస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు న్యాయవాది షఫీ

**గద్వాల, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీ వర్గానికి సంబంధించిన వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని గద్వాల కు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు న్యాయవాది, కాంగ్రెస్ నాయకులు షఫీఉల్లా, ఇక్బాల్, చాంద్, ముజాహిద్, గౌస్ ఎంపీ మల్లు రవికి వినతిపత్రం ఇచ్చారు. మంత్రి వర్గంలో ముస్లిం మైనారిటి లేకపోవడంవల్ల ఆ వర్గానికి సంబంధించిన వాళ్ల నిరాశ నిస్పృహతో వున్నారన్నారు.అట్టి విషయంలో మంత్రివర్గంలో ప్రాతినిథ్యం కల్పించవల్సిందిగా తెలంగాణ కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లవలసిందిగా మనవి చేశారు. గత ఏడాది క్రితం తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనార్టీలు ప్రధానంగా అధికారం చేజిక్కించుకోవడంలో ఒక ప్రధాన భూమికను పోషించారన్నారు.అదేవిధంగా మీరు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ యం.పి.గా పోటీ చేసినప్పుడు గద్వాల నియోజకవర్గంలో వున్న ముస్లిం మైనార్టీలు కాకుండ, మొత్తం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని తాలూకాలలో మెజార్టీ ముస్లిం మైనార్టీ వర్గంవారు మీకు సంపూర్ణ మద్దతు తెలిపి మీయొక్క గెలుపుకు దోహదపడినారన్నారు. అయితే ఏడాది క్రితం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ అభ్యర్థులకు టిక్కెట్ కేటాయించడం జరిగిందని, కానీ, దురదృష్టవశాత్తు ఏ ముస్లిం మైనార్టీ అభ్యర్థి కూడా ఆ ఎన్నికలలో గెలువ లేకపోయారన్నారు.అందుచేత అప్పుడు తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటికీ ఏ ఒక్క ముస్లిం మైనార్టీ వర్గానికి సంబంధించిన వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పించ లేకపోయారన్నారు. అయితే మా ముస్లిం మైనార్టీ వర్గంలో ఒక సమర్థవంతమైన నాయకున్ని యం.ఎల్.సి.గా అవకాశం కల్పించి మంత్రివర్గంలో తీసుకొనే అవకాశం ఉన్నప్పటికీ వేరే కులంవారికి అవకాశం ఇవ్వడం జరిగినదన్నారు.అందుచేత ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర మొత్తం 12 శాతం ముస్లిం మైనార్టీలు ఉన్నారన్నారు. మైనారిటీ వర్గంలో ప్రధానంగా ఇదే చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ ప్రభావం రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీకి నష్టం జరిగే ప్రమాదమున్నదని దీనిని అధిష్టానం గుర్తించాలన్నారు. దీనికి ఆసరాగా తీసుకుని ప్రధాన ప్రతిపక్షమైన బారాస పార్టీ వారు ముస్లిం మైనార్టీ వర్గాన్ని తప్పు తోవ పట్టించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుపై ప్రభావం పడే అవకాశమున్నదన్నారు. అంతే కాకుండ ముస్లిం మైనార్టీ వర్గంలో ఒక సమర్థులైన నాయకులను రాష్ట్రకార్పోరేషన్ పదవులతో, జిల్లా అధ్యక్ష పదవులలో అవకాశం కల్పించి వారికి సముచితమైన స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు. అదే విధంగా రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి సంబంధించిన ప్రాతినిథ్యం కల్పిస్తారని ఆశిస్తూ ఈ కార్యక్రమంలో కొండాపురం షఫీఉల్ల అడ్వకేట్, ముజాహిద్, ఇక్బాల్ అహ్మద్, చాంద్ పాషా, ఘట్టు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలి

### దామరగిద్దలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు ఆ సంఘం నాయకుల తీర్మానం


మాట్లాడుతున్న ముదిరాజ్ నాయకులు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ముదిరాజ్‌లంతా ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పుట్టి ఈదప్ప, వత్తు గుండ్ల హనుమంతు, బాపన్ పల్లి తిప్పన్న, గవినోల శ్రీనివాస్, లింగారెడ్డి పల్లి మొగులప్ప అన్నారు. ఆదివారం పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపన చేయాలని ఉద్దేశంతో మండల కేంద్రంలో మండల స్థాయి ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో భాగంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజ్ ఐక్యంగా లేని కారణంగానే అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామున్నారు.ముదిరాజులు ఐక్యంగాఉండి రానున్న స్థానిక ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. పం డుగ సాయన్నను చరిత్రను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఒకనాడు రాజులుగా ఉన్న ముదిరాజులు ఈనాడు రాజులుగా ఎందుకు కరాదన్నారు.ముదిరాజ్ కులాన్ని చైతన్యపరిచి రాజాధికారం కోసం పోరాటం చేయాలన్నారు. గ్రామ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ అవసరం వచ్చినా తన అభ్యర్థి కోసం ముందుండి పోరాటం చేయాలన్నారు. అందుకు ముదిరాజులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్టాపన జనవరి నెలలో ప్రతిష్టించేందుకు పెద్దల సమక్షంలో నిర్ణయించారు. విగ్రహ దాతగా బాపనపల్లి గవినోళ్ల శ్రీనివాస్ ముందుకు వచ్చారు. విగ్రహాన్ని దాతను ముదిరాజ్ సంఘం సభ్యులంతా అభినందించారు.అనంతరం పండుగసాయన్న విగ్రహ ప్రతిస్థాపన కమిటీని ఎన్నుకున్నారు.సుభాష్, చంద్రకాంత్, మాణిక్యప్ప, ఓం ప్రకాష్, నర్సింలు, చాపలి శ్రీనివాస్, బాపనపల్లి జల్లప్ప, బాలప్ప, బసవ రాజ్,అశోక్,ఊదరి నరసింహ, ముదిరాజ్ సంఘం యువ నాయకులు తదితరులు ఉన్నారు.

## సిద్ధాంతం లేనివారే రాద్ధాంతం చేస్తున్నారు

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాదిగ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధికార ప్రతినిధి

**గద్వాల,డిసెంబరు8 ప్రభాతవార్త:** కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరినామని చెప్పుకునే వారికి ఒక సిద్ధాంతం అంటూ లేదని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి రాద్ధాంతం చేయడమే వారి పనిగా వ్యవహరిస్తా రని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాదిగ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శెట్టి ఆత్మకూ ర్ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ అయ్యా సిద్ధాంతం లేని నాయకుల్లారా మీరు పార్టీలో చేరింది అభివృద్ధి కోసం కాదని, వ్యాపారాల కోసం అని విమర్శలు చేశారు. రాజకీయ సంతలో వ్యాపారం చేసే వారిలాగా ఎక్కడ సంత జరిగితే అక్కడ వ్యాపారం చేసే వారికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే మీకు ఎలాం టి తేడా లేదన్నారు.కానీ సంతలో వ్యాపారలైన నయమని,నిజాయితీ వ్యాపారం చేస్తారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సంత జరుగుతుందని,కాబట్టి కాంగ్రెస్ లో చేరినారు రేపు టిఆర్ఎస్ సంత జరిగితే అక్కడ మీరే ఉంటారని, అందుకే మీకు సిద్ధాంతాలు లేవని విమర్శలు చేశారు.ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరకముందు సరితమ్మ వర్గంలో చేరి ఎమ్మెల్యే ను విమర్శించినది మరచినావా అని ప్రశ్నించారు.కనీసం నీ పక్కన కూర్చున్న వ్యక్తి కండువా అయిన వేసుకున్నాడా ఇదేనా పార్టీపై ప్రేమ ఉన్నది అని నిలదీశారు. ఒకప్పుడు రెండు బంగ్లాలను విమర్శించి ఇప్పుడు అదే వర్గం పంచన చేరడం విడ్డూరంగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు.అయ్యా మీ మాటలకు ప్రజలలో విలువ ఉన్నదా ఒకసారి ఆలోచించండని సలహా ఇచ్చారు.నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది మీ వ్యవహారమని ని లక్ష్మణ్ విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి సద్దనోంపల్లి గోపాల్,కురువ శ్రీనివాసులు,అశోక్,రామాంజనేయులు అయ్యన్న, గణేష్, ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## దేశ జనాభా లెక్కల సేకరణలో బిసి కులగణనను చేర్చాలి

**ఇటిక్యాల, డిసెంబరు 8 ప్రభాతవార్త:** దేశంలో 2025 జనవరిలో చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అన్ని అంశాలతో పాటు, బిసి కులాలకు సంబందించిన జనాభా, వారి కులగణనను కూడా తప్పనిసరిగా చేర్చాలని, తద్వారా బీసీ లను అన్ని రంగాలలో భాగస్వాములను చేయడానికి వీలవుతుందని, ముఖ్యంగా రాజకీయపరమైన రిజర్వేషన్ లను కల్పించడానికి అవకాశం ఏర్పడుతుందని బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి వినోద్ కుమార్ సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1931 లో సేకరించిన బీసీ ల కులాల లెక్కలు తప్ప, ప్రభుత్వాల దగ్గర తీదిల జనాభా సమాచారం లేకపోవడం దారుణమైన విషయం. 2021 జనాభా లెక్కలు వాయిదా పడటం వల్ల దేశంలో జనాభా సమాచారం లేకుండా పోయిందని ఇప్పటికైనా సమగ్ర జనాభా లెక్కల సేకరణను చేపట్టాలని బీసీల ఉద్యోగాల, రాజకీయ పరమైన రిజర్వేషన్స్ డిమాండ్స్ వచ్చినప్పుడల్లా కోర్టులు వారి కుల గణన సమాచారం ఇవ్వకపోవడం వల్ల కోర్టులు కూడా ఏ తీర్పులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అందుకు కేంద్రం వెంటనే సేకరణకు సంబందించిన చర్యలు చేపట్టాలని లేదంటే అగ్రవర్ణ పెట్టుబడిదారుల వల్ల, బడా వ్యాపారుల వల్ల విపరీత దోపిడి వల్ల, ఆధిపత్యం వల్ల, బహుజనుల భాగస్వామ్యం కొరవడి వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదం పొంచివున్నాయని ప్రభుత్వాలు బిసిల డిమాండ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున తమను తాము వ్యవస్థను కాపాడుకోవడానికి పోరాటంలోకి దిగాల్సి ఉంటుందన్నారు.

ప్రభుత్వాలు బహుజనులకు తమ జనాభాకు తగిన అన్ని అవకాశాలు కల్పిస్తూ, భాగస్వామ్యాన్ని పెంచాలని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివరాలలో ఎలాంటి తప్పులులేకుండా,కులగణన వివరాలను వెల్లడి చేయాలని బహుజన రాజ్య సమితి అధ్యక్షులు వాల్మీకి, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సామాజిక ఉద్యమ కారుడు డా. ప్రేమ్ కుమార్ ప్రభుత్వాలను కోరారు.

## శ్రీ శ్రీ వీరభద్రేశ్వర , స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**గద్వాల,డిసెంబరు 8 ప్రభాతవార్త:** గద్వాల మండలం పూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా గ్రామస్తుల ఆహ్వాన మేరకు వీరభద్రేశ్వర స్వామి ని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామీ వారి ఆశీస్సులను పొందారు.అనంతరం, ఆలయ అర్చకులు, గ్రామస్తులు బాసు హనుమంతు నాయుడును, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోనేష్, నూర్ పాషా,శ్రీరాములు,తిరుమలేష్, మద్దిలేటి,ఆంజనేయులు, నరసింహులు,కామేష్,జస్వంత్,రాముడు,పరమేశ్,వీరేష్,నరేందర్,కృష్ణ నాయుడు,రాజశేఖర్,భారత్,అంజి,మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ ఓపెన్ టెన్త్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

**మక్తల్ టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** సార్వత్రిక విద్యాపీఠము వారి ఆదేశానుసారము ఓపెన్ ఇంటర్ మరియు ఓపెన్ ఎస్ ఎస్ స్సి అడ్మిషన్లు ఈనెల 11 వరకు జరుగుతున్నాయి ఆసక్తిగల అభ్యర్థులు 11 డిసెంబర్ లోపల అడ్మిషన్ పొందగలరు. ఇట్టి అవకాశం చివరిది అని తెలియజేస్తూ, మధ్యలో బడి మానివేసిన విద్యార్థులు మరియు గృహిణులు ఇతర వృత్తి పనులు చేస్తున్నటు వంటి వారందరికీ కూడా 15 సంవత్సరాలు పైబడి ఉంటే ఇట్టి కోర్సులకు అర్హులు అని సమన్వయకర్త అనిల్ గౌడ్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని లేదా ఈ నెంబర్ కు 9494270940 రాజగోపాల్‌ని కలిసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అని ల్ గౌడ్ ఒ ప్రకటనలో తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బిజినేపల్లి డిసెంబరు 8 ప్రభాతవార్త :** లింగసానిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ చటమోని సోములమ్మ మనవడు వివాహానికి ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కాంగ్రెస్‌నాయకుడు తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు, మండల అధ్యక్షుడు మిద్దె రాములు రవీందర్ రెడ్డి నరేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి నరేందర్ గౌడ్ రామన్ గౌడ్ పరశురాములు స్టార్ రాజు తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న వంట మాతకు అభినందనలు



**బిజినపల్లి డిసెంబరు 8 ప్రభాతవార్త :** కారుకొండ ప్రాథమిక పాఠశాల వంట మాత జిల్లా స్థాయిలో జరిగిన మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటల పోటీల ఎండి గౌసియ ద్వితీయ బహుమతి సాధించింది. వంటల పోటీల్లో బహుమతి సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్ ఖలీల్ బాలరాజ్ నిరంజన్ రావు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం పట్ల వంట మాత చూపిస్తున్న శ్రద్ధ పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## జడ్చర్లలో ఘనంగా బోధి దినోత్సవం



**జడ్చర్ల,డిసెంబరు8,ప్రభాతవార్త:** జడ్చర్లలోని డా.బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో బోది దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచానికి శాంతిని బోధించిన గౌతమ బుద్ధునికి రావి చెట్టు కింద జ్ఞానోదయం పొందిన రోజును బోధి దినోత్సవంగా పాటిస్తామని అందుకే గుర్తుగా నేడు బోధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని కౌన్సిలర్ దేశవాళి సతీష్‌కుమార్ తెలిపారు. గార్డెన్‌లోని బుద్ధ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. జీవితంలో నిజమైన శాంతి బుద్ధుని బోధనల ద్వారా మాత్రమే సాధ్యమని గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య అన్నారు.గార్డెన్‌లో బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటుచేసిన కౌన్సిలర్‌ను అభినందించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 3వాలంటీర్లు వనజ,వాణి,మనూష పాల్గొన్నారు.

## వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**-108 అంబులెన్స్ ప్రారంభం**

**ఊర్కొండ, డిసెంబరు 08 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో అద్భుతమైన ఫలితాలను సాధిస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం వైద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని, పేద ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో తీసుకురావడానికి అన్నివిధాల కృషిచేస్తున్నారు. ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రి హైదరాబాదులో 108 అంబులెన్స్‌లను మండలాలకు అందించారు. మండలానికి మంజూరైన 108 వాహనాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, మండల కార్యనిర్వహక అధ్యక్షుడు ధ్యాప నిఖిల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి సమీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదినారాయణ, నాయకులు అయ్యూబ్ పాష, తిరుపతి రెడ్డి, అనిల్‌రెడ్డి, వాహిదొ ద్దీన్, మనోహర్‌రెడ్డి, గోపినాయక్, రామస్వామి, కైసర్, షాకేర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



108 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## కష్టపడి కాదు, ఇష్టపడి చదివాలి

**- పీయూ పరీక్షల నియంత్రణ అధికారి రాజకుమార్**

**మహబూబ్‌నగర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యం సాధించాలని పీయూ పరీక్షల నియంత్రణ అధికారి రాజకుమార్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రముఖ సైకాలజి అధ్యాపకుడు డా జంగం విశ్వనాథ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగ విజేతలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం గురుతర బాధ్యత అని, కష్టపడి కాదు ఇష్టపడి చదివి అనుకున్నది సాధించాలన్నారు. అనంతరం జంగం విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఖచ్చితమైన లక్ష్యం ఎంచుకొని ముందుకు సాగాలని విజయం ఏదో ఒక రోజు తప్పక వరిస్తుందని చెప్పారు. తన యాప్‌ద్వారా శిక్షణపొంది ఉద్యోగం సంపాదించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉద్యోగం పొందిన వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డా రాజేందర్ సింగ్, జాయింట్ డైరెక్టర్, ఉన్నత విద్య శాఖ తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాపికను అందజేస్తున్న రాజకుమార్, నిర్వాహకులు

## తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం తగదు

**వెల్దండ, డిసెంబరు 08 ప్రభాతవార్త:** తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం తగదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలే అశోక్ అన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సంస్కృతి కార్యక్రమాలకు ఒక పునాది ఉండేది, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణకు అన్ని అవమానాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో కాంగ్రెస్ ప్రభు త్వం పునరాలోచించాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఉన్న ఆనవాలు లేకుండా చేయడమేనా మార్పు అని ప్రశ్నించారు. ఇంతకు ముందు ఉన్న మాదిరిగానే తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని డిమాం డ్ చేశారు. నాయకులు నారాయణ, రాజు, గంగాధర్, జంగయ్య, రాములు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్

## స్నేహితుడి కుటుంబానికి అండగా స్నేహితులు

**వెల్దండ, డిసెంబరు 8 ప్రభాతవార్త:** తమతో పాటు ఆడి పాడి చదువుకున్న తోటి స్నేహితుడు అకాల మరణం చెందడంతో తోటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని 1998 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న ఎర్రవల్లి గ్రామానికి చెందిన సలేశ్వరం కొద్ది నెలల క్రితం మృతి చెందాడు. తమ స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని రూ.85 వేల రూపాయలను సమకూర్చి బ్యాంకులో డిపాజిట్ చేసి ఆదివారం ఏఎస్ఐ జక్కుల్ల చేతుల మీదుగా మృతుని భార్య రేణుకకు అందించారు. కార్యక్రమంలో తోటి స్నేహితులు సురేష్ కుమార్, అంజన్ కుమార్, తిరుపతి, సుశీల్, తిరుపతయ్య, రవీందర్ రెడ్డి, కొండల్, తారక రామారావు, జక్కుల శ్రీను, కృష్ణ, యాదగిరి, శ్రీను నాయక్, పురుషోత్తం రెడ్డి, మల్లికార్జున్, ఈదమన్న, కిరణ్‌కుమార్, అన్వర్ బేగం తదితరులున్నారు.

## భూత్పూర్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**భూత్పూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని కరివెన గ్రామంలో అంగన్వాడీ భవనం, చౌల తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ఆదివారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డితో పాటు నాయకులు హరియా నాయక్, దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తమన్నగౌడ్ పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

## మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం కృషి

**మదనాపురంకు అంబులెన్సు ఏర్పాటు : దేవరకద్ర ఎమ్మెల్యే**

**కొత్తకోట డిసెంబరు 8 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మదనపురం మండల కేంద్రంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్లో నూతన అంబులెన్స్‌ను వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ క్షతగాత్రులను వైద్యం కోసం తరలించేందుకు అంబులెన్స్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కుంటుపడిన వైద్య రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళిస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వైద్యారోగ్య శాఖపై ఏకంగా రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5లక్షల నుంచి 10 లక్షల కు పెంచామని, ఆరోగ్య సబ్ సెంటర్లు, పిహెచ్‌సి లు, ఏరియా హాస్పిటల్స్ , మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలకు 500 కోట్ల రూపాయలు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని అన్నారు, త్వరలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి మరియు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, 2 వేల కోట్ల రూపాయలు లతో కొత్త ఉస్మానియా హాస్పిటల్ కు శంకుస్థాపన చేసుకోబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ నారాయణ, శరత్ రెడ్డి, నాగన్న, కృష్ణ, జగదీష్, మహేష్, రవీందర్ రెడ్డి, మహదేవన్ గౌడ్, అంజాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో అంబులెన్సు ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

# ఐక్యమత్యంతో సమస్యల సాధనకు కృషి చేద్దాం

**గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు**

**నారాయణపేట టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ఉద్యోగులందరూ ఐకమ్యత్యగా ఉన్నప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అన్ అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య కేంద్రంలో శనివారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం నారాయణపేట జిల్లా శాఖ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అనంతరం జరిగిన సమావేశంలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శనివారం నారాయణపేట జిల్లాలో సామరస్య పూర్వకంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కొత్తగా ఏర్పడిన టీజీవో సంఘం ఉద్యోగుల కోసం నిరంతరం పనిచేయాలన్నారు. ముఖ్యంగా మహిళా కార్యవర్గానికి ఎక్కువ బాధ్యత ఉందని మహిళా అధికారులు, ఉద్యోగుల సమస్యలపై మహిళా కార్యవర్గం స్పందించి సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మన సంఘానికి వందల సంఖ్యలో ఆఫీస్ బేరర్లు ఉన్నారని ఆయన తెలిపారు. నారాయణపేటలో జరిగిన సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర కమిటీ తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు. గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం తరఫున ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు 54 సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ వాహనాల బిల్లులు చెల్లించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ వాహనానికి నెలకు 60 వేల చొప్పున ఖర్చు అవుతుందని, కానీ ఇంకా 2012 లోని పెట్రోల్ ధరల ఆధారంగా వాహనాల అద్దెలు చెల్లిస్తున్నారని, ఈ విషయంలోనూ రాష్ట్ర కమిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందన్నారు. మనకు అన్యాయం జరిగితే ఉన్నతాధికారులను ప్రశ్నించాలన్నారు. ఎంపీడీవోలు తహసిల్దారుల బదిలీల గురించి చీఫ్ సెక్రటరీ తో మాట్లాడతామన్నారు. ఒక డిఎ ఇచ్చి పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు. నారాయణపేట జిల్లాలో టీజీవో భవన నిర్మాణానికి స్థలం కోసం జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించాలన్నారు.

అలాగే ఏడాదిలోపు సంఘానికి సంబంధించిన ఒక కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని, అందుకు రాష్ట్ర కమిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా రాష్ట్ర కమిటీ కార్యాలయ తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే అధికారులపై జరిగిన దాడుల గురించి ఆయన ప్రస్తావిస్తూ రాజకీయ కుట్రతో జరిగే దాడులను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని సూచించారు. ఉద్యోగుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసేందుకు వెనకంజ వేసేది లేదని ఆయన పేర్కొన్నారు. టీజీవో జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా మొగులప్ప (డిఆర్డిఓ), అసోసియేట్ ప్రెసిడెంట్‌గా హరి ప్రసాద్ (డిటిఓ) ఉపాధ్యక్షులుగా మల్లికా ర్జునరావు, నరేష్, జ్యోతి, కార్యదర్శిగా సతీష్ కుమార్ (తహసిల్దార్ మక్తల్), జాయింట్ సెక్రెటరీలుగా హిరియా నాయక్(ఈఈ పీ ఆర్), శ్రీధర్ (ఎంపీడీవో), రాణి (డిటి కలెక్టరేట్), ట్రెజరర్ గా ధనుంజయ గౌడ్ (ఎంపీడీవో ఉట్కూర్), ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రామకృష్ణ, ప్రచార కార్యదర్శిగా ఎంఏ రషీద్(డిపిఆర్ఓ), ఆఫీస్ కార్యదర్శిగా ఉదయ్ కుమార్ (ఎంపిఓ), కల్చరల్ కార్యదర్శిగా మోహన్ కుమార్, స్పోర్ట్స్ గేమ్స్ కార్యదర్శిగా ఎండి జమీల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జాన్ సుధాకర్ (డిఏవో), బాలరాజ్ (డిటి), కే గోపాల్, విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం కార్యదర్శి సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ లక్ష్మణ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ గౌడ్, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, మహిళా కమిటీ రాష్ట్ర నాయకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, హాజరైన నాయకులు, అధికారులు

# అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆచారి తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలి

**- యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్**

**కల్వకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్రం పీకల్లోతు అప్పుల ఊబిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు దిశగా పనిచేస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ బిజెపి నాయకులు పాలిస్తున్న రాష్ట్రాల్లో మీ ప్రభుత్వాలు ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చనందుకు ర్యాలీ చేశారా అని ప్రశ్నించారు. ఎదుటి వారిపై వేలెత్తి చూపేముందు ముందు తమవీపు చూసుకోవాలని హితవు పలికారు. 2014 నుంచి నేటి వరకు కేంద్ర బిజెపి సర్కార్ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తెలిపారు. మోదీకా గ్యారెంటీలకి పంగనామం పెట్టినందుకా, నల్లధనం ఎంత తెస్తా అని ప్రజల చెవులలో పువ్వు పెట్టినందుకా, ఆ నల్లధనం తెస్తే ఒక్కొక్కరికి రూ.15 లక్షలు వేయొచ్చని ఆశరేపినందుకా, బడ్జెట్ లో తెలంగాణకి గుండుసున్నా ఇచ్చినందుకా, గత పదేళ్ళలో ఒక్క కేంద్ర విద్యాలయం తెలంగాణకి ఇవ్వనందుకా, పీఎం కిసాన్ పేరుతో 2019 వరకే సగం ఇచ్చి తర్వాతి రైతులకి ఎగవేత పెట్టినందుకా.. దేనికోసం ర్యాలీ చేస్తున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతు రుణమాఫీ చేసిందని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తుందని, 500 కే సిలిండర్ ఇస్తుందని, ఆరోగ్యశ్రీని రూ.10 లక్షల వరకు పెంచిందని, వరి రైతులకు రూ.500 బోనస్ ఇస్తుందని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ వారికి 48 గంటల్లోనే డబ్బులు జమచేస్తుందని, మహిళలకి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తుందని తెలిపారు. రాష్ట్రం పీకల్లోతు అప్పుల్లో ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా అమలుపరిచే దిశగా పనిచేసుకుంటూ పోతుందని తెలిపారు. ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకి అందిస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం పై ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం ఉందని తెలిపారు. బీజేపీ ర్యాలీలో బీజేపీ నాయకులు తల్లోజు ఆచారి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఏ పని పాట లేకుండా ఆడవారు ఎర్ర బస్సులో ఎక్కి పట్నం తిరుగుతున్నారని మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడారని, తక్షణమే మహిళ లోకానికి ఆచారి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అభినవ్ రెడ్డి, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు, యువజన కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, యువజన కాంగ్రెస్ వెల్దండ మండల ఉపాధ్యక్షులు మహేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య గౌడ్ , శ్రీహరి, కడ్తాల్ మండల్ ఉపాధ్యక్షులు సాయి, నాయకులు కురుమూర్తి, మల్లేష్ గౌడ్, శివ, ధర్మ, రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్

### ఈనెల 14, 15 తేదీలలో నిర్వహించే సీపీఎం జిల్లా

# మహాసభను జయప్రదం చేయండి

**-సీపీఎం జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ -సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు**

**కల్వకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** ఈ నెల 14, 15వ తేదీలలో అచ్చంపేట పట్టణంలో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ మహాసభలకు సీపీఎం జాతీయ నాయకులు కామ్రేడ్ బివి. రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరవుతారని, అదేవిధంగా ప్రజా వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కూడా వస్తున్నారన్నారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ సభ్యులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. సీపీఎం పార్టీ మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారని, మహాసభల సందర్భంగా నూతన కమిటీ నిర్మాణంతో పాటు అనేక ప్రజా సమస్యలపై చర్చించి రాబోయే రోజుల్లో వాటి పరిష్కారం కోసం ఉద్యమాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అచ్చంపేట విస్తీర్ణం రీత్యా చూస్తే చాలా పెద్దదని కానీ పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఉన్నప్పటికీ దీనిపై పాలకుల దృష్టి పెట్టలేదని, ప్రస్తుతం ఈ ప్రాంతం నుండి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావటం వల్ల కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ ప్రాంత యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలన్నారు. 14న నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు. అనంతరం మహాసభల పోస్టరును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరుశురాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, గ్రామ శాఖల కార్యదర్శులు శ్రీనివాసులు, యాదయ్య, పరమేష్, మరియు సిఐటియు, కేవీపీఎస్ నాయకులు శంకర్, మహేష్, అశోక్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

## మక్తల్ జాతరకు సీఎంకి ఆహ్వానం



**మక్తల్, డిసెంబ'రు 8 ప్రభాతవార్త:** ఈ నెల 15న జరిగే మక్తల్ పడమటిఆంజనేయస్వామి జాతరఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆయనను ప్రత్యేకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. కార్యక్రమంలో జి.బాలకృష్ణారెడ్డి, జి.ల'క్ష్మారెడ్డి, రవికుమార్ యాదవ్, ఈఓ శ్యాం సుందర చారి, ధర్మకర్త ప్రాణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్స్ హాండ్ బాల్ సెలక్షన్



**పెబ్బేరు డిసెంబరు 8 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని బిజెపి గ్రౌండ్ నందు వనపర్తి జిల్లా హాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ బాలుర సెలక్షన్స్ నిర్వహించారు. వనపర్తిజిల్లా వ్యాప్తంగా 12మంది సెలక్షన్ అయ్యారు అందులో పెబ్బేర్ నుంచి ఆరు మంది సెలక్షన్ అయ్యారని కమిటీ వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, కేఎల్ఆర్‌స్పోర్ట్స్ అధ్యక్షులు కృష్ణకుమార్‌రెడ్డి , కౌన్సిలర్లు సుమతి ఎల్లయ్య, అప్సర్ సాయినాథ్, వ్యాయా మ ఉపాధ్యాయులు కమలాకర్ ఫిజికల్ డైరెక్టర్ ఉమాశంకర్, ఆంజనేయులు, శిరీష, అశోక్, సుధీర్ మరియు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు, వనపర్తి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల జనవరి 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారు.

## భూకబ్జాలపై బీఎస్పీ పోరాటం : జిల్లా అధ్యక్షుడు బుదిగేలి శ్రీనివాసులు



**ధన్వాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ధన్వాడలో బీజేపీ నాయకులు గ్రామ కంఠం భూములు కబ్జాలు చేస్తుంటే అధికార కాంగ్రెస్ నాయకులు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగేలి శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ధన్వాడలోని ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే రహదారిలో గ్రామ కంఠం భూమి ఉందని, ఇది గుర్తించిన అధికారులు బోర్డును ఏర్పాటు చేస్తే దానిని భూకబ్జాలు చేసిన కొంత మంది నాయకులు, తొలగించారన్నారు. భూ కబ్జాలకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు రహస్య ఒప్పందం కుదిర్చుకున్నారన్నారు గ్రామ కంఠం భూమి గుర్తించిన అధికారులు ప్రభుత్వం బోర్డును ఏర్పాటు చేస్తే ఎలా తొలగిస్తారన్నారు. దీనికి రాజకీయ పార్టీకి చెందిన నాయకులే కారణం అన్నారు. ధన్వాడలో నీతులు మాట్లాడే బీజేపీ నాయకులు గ్రామ కంఠం భూమిని ఎలా కబ్జాలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో గ్రామ కంఠం భూమితో పాటుగా ఎస్టీ హాస్టల్ భూములపైన పోరాటం చేస్తామన్నారు. ధన్వాడలో బీజేపీ, కాంగ్రెస్ నాయకుల భూ కబ్జాలో రహస్య ఒప్పందం ప్రజలకు వివరిస్తామన్నారు గ్రామ కంఠంలో ఏర్పాటు చేసిన బోర్డును వెంటానే ఏర్పాటు చేయాలన్నారు. భూ కబ్జాలకు పాల్పడే నాయకులకు స్థానిక ఎన్నికల్లో అధికారం ఇస్తే ధన్వాడలో ఇక ఏ ఒక్క గ్రామ కంఠం భూమి ఉండదని. ఇప్పుడు కబ్జాలు చేసిన భూమిని సైతం తప్పుడు రికార్డులతో స్వాధీనం చేసుకునేందుకు బీజేపీ కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని బొదిగేలి శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశాడు భూ కబ్జా నాయకులపై యువత కన్నేసి చూడాలన్నారు. భూ కబ్జా నాయకులకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతాం

**బీఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్**

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యార్థుల పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడతామని బీఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా హేమంత్ మాటాడుతూ గత వారం రోజులుగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల, కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో ఆహార నాణ్యతలను పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన భోజన సదుపాయం కల్పించాలని నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో గురుకుల పాఠశాలలు బలోపేతం దిశగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమస్యలు లేకుండా పరిష్కారం చూపిన్నట్లు తెలిపారు. కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా వారి పొట్ట కొడుతుందని మండిపడ్డారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు ఎన్నో చోటు చేసుకున్న ఇంకా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి ఏ సమస్య ఉన్న వెంటనే టిఆర్ఎస్వి స్టూడెంట్ యూనియన్ ఆశ్రయించాలని వారి వెన్నంటే ఉండు పోరాటం చేస్తామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న హేమంత్ ముదిరాజ్

## శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ విజయవంతం

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 8 ప్రభాతవార్త :** గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురసప్కరించుకొని రామశ్వరమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ, సాత్విక మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ విజవంతంగా ముగిసింది. పట్టణంలోని రావూస్ కళాశాలలో నిర్వహించిన ఈ టెస్ట్లో 98 మంది విద్యార్థులు పాల్గొని టాలెంట్ టెస్ట్ రాశారు. టెస్ట్‌లో గెలు పొందిన విద్యార్థులు చాణక్య స్కూల్‌కు చెందిన అక్షర మొదటి స్థానంలో నిలిచి రూ. 3000 నగదు బహుమతి పొందింది. ప్రతిభ హైస్కూల్‌కు చెందిన కె. ప్రేమ్ సాయి ద్వితీయ స్థానంలో నిలిచి రూ.2000, శ్రీ చైతన్య స్కూలుకు చెందిన ఎం. అర్జున్ చంద్ర తృతీయ స్థానంలో నిలిచి రూ.1000 నగదు బహుమతులను పొందారు. పెబ్బేరు మాడల్ స్కూల్‌కు చెందిన ఒమేజ్ కు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి నగదు బహుమతిని పొందాడు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లేశ్, రావూస్ కళాశాల ప్రిన్సిపల్స్ కొండ శ్రీనివాసులు, అమరేందర్ రెడ్డి, వినోద్, రామేశ్వరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మంకాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థి

## మారుమ్రోగిన అయ్యప్ప నామస్మరణ

**చిన్న చింతకుంట,డిసెంబరు 8 ప్రభాతవార్త :** స్వామియే శరణమయ్యప్పు.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో చిన్నచింతకుంట మండల కేంద్రం మార్మోగింది.శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మహా పడిపూజ కార్యక్రమం ఉదయం నాలుగు గంటలకు గణపతి హోమంతో ప్రారంభమై, గ్రామంలో పురవీధులగుండా కలశా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణంలో ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. కాగా కమ్మరి శ్రీనివాసులు, అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ సందర్భంగా 18 కలశాలకు ప్రత్యక్ష పూజలు నిర్వహించి కుమ్మరి శ్రీనివాసులకు 18 కలశాలతో అభిషేకించారు. అశోక్ రెడ్డి స్వామి భజన పాటలతో అక్కడి ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మారుమ్రోగింది. అయ్యప్ప స్వాముల పేటతుళ్ళి భక్తులను ఆకట్టు కుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. సుమారు 1000 మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించా రు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆ ర్ సతీమణి కవిత, మాజీ జడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి పూజలు నిర్వహిస్తున్న గురుస్వాములు



అయ్యప్ప పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**గోపాల్‌పేట డిసెంబరు 8 ప్రభాతవార్త :** గోపాల్ పేట మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ విగ్రహాలను నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి,స్థానిక ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే అణగారిన వర్గాల చదువు, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు,అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారని అంతటి గొప్ప మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా భారతదేశ ప్రజ పరిపాలన నడుస్తుందని కొనియాడారు.ప్రపంచ మేధావులలో మన దేశం నుండి ఎన్నో అత్యునత పురస్కారాలు అందుకున్న ఘనత అంబేద్కర్ చెందింది అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో జన్మించడం మనందరికీ గర్వకారణం కనుక అలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని మన గ్రామీణ యువకులు సమాజాన్ని ముందుడి నడిపించాలని కోరుకుంటున్నానని, అంతటి మహనీయుల ఆశయాలను సాకారం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మావిళ్ల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విశారధన్ మహారాజ్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్,సింగిల్ విండో ఉపాధ్యక్షులు గువ్వల రాములు,స్థానిక మండలాల ఇంచార్జ్ మంద సత్యశీల రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ శ్రీను,మండల మాజీ సర్పంచ్ బాలరాజు,కర్రోళ్ల స్వప్న భాస్కర్,ఎద్దుల గోపాల్,జోగు సంజీవ్, ఓంకార్ సామేలు,రాజు,వడ్డేమాన్ రవి,పులేందర్, మతీన్ మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల విగ్రహాలను
ఆవిష్కరిస్తున్న ఎంపీ ఎమ్మెల్యే స్థానిక నాయకులు



సభలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

## వ్యవసాయ సాగులో మార్పు ఉద్యానవనంతో అధిక లాభాలు

- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**వంగూరు, డిసెంబరు 08 ప్రభాతవార్త:**వ్యవసాయ రంగంలో ఆధునికతగా మార్పులు నిర్వహించే రైతన్నలు అభివృద్ధి బాటలో నడిచేందుకు అధునాతన పద్ధతిలో వ్యవసాయ సాగును చేసి పంటలను పండించి అభివృద్ధి బాటలో రైతన్న నడుస్తున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వంగూరు మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో రైతులకు మంజూరైన స్పింక్లర్ల పైపులను అందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశంలో 33కోట్లమంది ఉండేవారని వారికి ఒక్క పూట భోజనం దొరికితే సంబరపడే వారని, ప్రస్తుత కాలంలో వ్యవసాయ సాగులోమార్పులు జరిగి సంవత్సరకాలం రైతన్నలు పంటలు సాగు చేయకపోయినా దేశంలో ఉన్న ప్రజలకు మూడు పూటల భోజనాన్ని అందించే గింజలు నిల్వ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భారతదేశం వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందుతుందని ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి దేశం ఎదగడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతు పక్షపాతిగా ప్రభుత్వాన్ని నడిపిస్తూ రైతన్న అభివృద్ధికోసం పాటుపడుతున్నారని ఆయన గుర్తుచేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే శ్రీరామ్ సాగర్, నాగార్జునసాగర్ శ్రీశైలం జూరాల వంటి ప్రాజెక్టులను నిర్మించి పంట సాగు కోసం కాల్వల ద్వారా సాగునీటిని అందిస్తుండడంతో రైతులు పంటలను సాగు చేసి ప్రపంచానికే మూడు పూటలా భోజనాన్ని అందించే దిశగా అభివృద్ధి చెందారని ఆయన అన్నారు. రాబోయే రోజులలో నీటి ఆదా చేయడం చాలా ముఖ్యమని, నీళ్ల కాలువల ద్వారా వస్తున్నాయి అని నీటి వృధా చేయకుండా అరికట్టాల్సిన అవసరం ఉందని, వీలైనంతవరకు కూరగాయల పంటలకు, ఉద్యానవనాలను సాగు చేసుకోవడానికి ప్రయత్నం చేసి అధిక దిగుబడులు సాధించి అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం ప్రధానంగా వ్యవసాయంతో పాటు హార్టికల్చర్, ఉద్యానవనాల పెంపకం మీద కూడా ప్రత్యేక దృష్టి పెట్టిందని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ ఉద్యానవనాలకు సంబంధించిన ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, పామాయిల్ ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహివాలనే ఉద్దేశంతోనే బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకునే పప్పు దినుసుల మీద నూనెల మీద ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రణకై పామాయిల్ పంట సాగు చేయాలని సూచించారు. ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ మెంబర్ కెవిన్ రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్, ఏఈఓ ప్రేమ్‌కుమార్, వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీచైర్మన్ పాండురంగారెడ్డి,అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, నాయకులు హేమారెడ్డి, లక్ష్మారెడ్డి, లాలూ యాదవ్, విష్ణు,నందు, తిరుమలయ్య తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



రైతులకు స్పింక్లర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## కాలుష్య కోరల్లో.. కొండేరు, జింకలపల్లి

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూ డబ్బులు ఖర్చు చేసి వైద్యం చేసుకుంటున్నామని కంపెనీ నిర్వహణ వల్ల ప్రతినిత్యం కంపెనీ నుండి వెలువడే వాయు కాలుష్యం అలాగే పక్కనున్న పంట పొలాలలోకి వ్యర్థ కలుషిత నీటి వల్ల ప్రజలు సమీప పంట పొలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కలుషిత నీటి విడుదల. అలాగే వాయు కాలుష్యం వల్ల జింకలపల్లి గ్రామ ఇళ్లలోకి ఇంటి పైన ఉండే నీటి ట్యాంకులపై పొగ పారినవిగా తయారవుతున్నాయి. కలుషిత నీటిని తాగడం వలన గతంలో గొర్రెలు, పశువులు, చేపలు మృతి చెందుతుండగా బాధితులు కంపెనీ ముందు ఆందోళన చేపట్టిన ఘటనలు కూడా ఉన్నాయి. నష్టం జరిగిన బాధితులు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే వారికి కొంత పరిహారం ఇచ్చి యాజమాన్యం చేతులు దులుపుకుంటున్న పరిస్థితి కూడా వస్తూనే ఉంది. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కంపెనీ ఏర్పాటు వల్ల జాతీయ రహదారికి కూత వేటు దూరంలో గతంలో కొట్టం ఇంజనీరింగ్ కళాశాల నిర్వహిస్తుండగా కంపెనీ నుండి వెలువడే వాయుకాలుష్యం కారణంగా విద్యార్థులు రోడ్డుపై ఆందోళనలు చేసిన పరిస్థితి కూడా ఉందని కంపెనీ వల్ల కళాశాల మూత పడినట్లు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ కంపెనీ ద్వారా వాయు కాలుష్యం, కలుషిత నీటిని అరికట్టాలని మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండేరు జింకలపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు దృష్టికి తీసుకుపోగా వారు జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ ను కలిసి ఎన్ఎస్ఎస్ కంపెనీ ద్వారా వాయు కాలుష్యం. కలుషిత నీటిని అరికట్టేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు. అంతేకాక హైదరాబాదులోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సైతం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన కంపెనీపై విచారించి ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఫిర్యాదుదారులకు కూడా సమాచారం ఇవ్వలేదు.



కంపెనీ సమీపంలో ఉన్న బావిలో కలుషితంగా మారిన నీరు

**పంట సాగు తరహాలో**
**భూమిలోకి పొలంలోకి వదులుతున్న కలుషిత నీరు..**

ఎన్ఎస్ఎస్ కంపెనీ ద్వారా రసాయన వ్యర్థాలను శుద్ధి చేశాక బయటకు పంపాల్సి ఉండగా అలా చేయకుండా కంపెనీ పక్కనే రెండు గ్రామాల రైతులకు చెందిన దాదాపు 70 ఎకరాలను లీజుకు తీసుకొని ఎకరాకు రూ.30 వేల నుండి రూ. 40 వేల రైతులకు చెల్లించి ఆ రైతుల పొలాలలోకి కలుషిత నీరు నిలువచేసిన ప్రాంతం నుండి పైపుల ద్వారా లీజుకు తీసుకున్న భూమిలోకి పంట సాగుకు ఏ విధంగా నీటిని వదులుతారో ఆ విధంగా కలుషిత నీటిని వదిలి తిరిగి ఆ భూమిలో కలుషిత నీరు నిండిన తర్వాత మరొక మడిలోకి నీటిని వదిలి ట్రాక్టర్‌తో చదును చేస్తూ కూలీలు సైతం పొలాలలోకి కలుషిత నీటిని యాజమాన్యం విడుదల చేస్తున్నారు. ఈ కంపెనీ నిర్వహణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పర్యావరణ పరిరక్షణ వంటి నిబంధనలు పాటించకుండా వ్యవహరించడంతో సమీపంలో పంటలు వేసిన పండే అవకాశాలు లేవని జింకలపల్లి, కొండేరు గ్రామాల పొలాలు ఉన్న రైతులు ఆవేదన చెందుతున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కంపెనీ నుండి వెలువడే వ్యర్థ కలుషిత నీటిని విచ్చలవిడిగా లీజుకు తీసుకున్న భూములలో అలాగే పక్కనే ఉన్న లచ్చుమ్మ చెరువులోకి కలుషిత నీరు చేరిపోవడంతో చాలాసార్లు చేపలు కూడా మృతి చెందుతున్నాయని అలా అంతేకాక షేక్‌పల్లి వాగు ద్వారా కలుషిత నీరు కృష్ణా నదిలోకి కూడా కలుస్తుందని షేక్ పల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**వాయు కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న గ్రామాల ప్రజలు...**

ఎన్ఎస్ఎస్ కంపెనీ పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ చిమ్నీ నుండి పొగ వదులుతుండగా పగలు, రాత్రి, గాలి ఎటువైపు వీచితే అటువైపు దుర్వాసన వెదజల్లుతుందని పక్కనే 44వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు కూడా వాయు కాలుష్యం పీల్చుకుంటూ నిత్యం ప్రయాణిస్తున్నారు. అంతేకాక జింకలపల్లి గ్రామం పొగాకు కంపెనీ స్టేజి, కొండేరు గ్రామాలలోకి పొగ ద్వారా సన్నని నల్లగా ఉండే నుసి లాంటిది బయటకు వచ్చి ఇళ్లలోకి ఆరు బయట కూర్చున్న పడుతుందని బట్టలు ఉతికి ఆరుబయట ఆరవేసిన అవి నల్లగా కలర్ మారిపోతున్నాయని జింకలపల్లి గ్రామానికి చెందిన ప్రజలు వాపోతున్నారు. పరిశ్రమ ఏర్పాటు చేసే సమయంలో భూములు ఇస్తే చదువుకున్న వారికి స్థానికంగా ఉపాధి దొరుకుతుందని ఆశించి భూములు ఇచ్చారు. రైతులు కానీ ఏటేటా పరిశ్రమ నుండి వెలువడే వాయు కాలుష్యం, అలాగే కంపెనీ నుండి బయటకు వచ్చే కలుషిత నీటి వల్ల పంటలు పండే భూములలో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని వ్యవసాయ బావి ఉండగా ఆ బావిలోకి కలుషిత నీరు చేరి ఆ బావిలోని నీరు పచ్చగా మారిపోయి కనిపిస్తుంది. కంపెనీ పక్కనే సాగుచేసిన పంటలు కూడా వాయు కాలుష్యం వల్ల దిగుబడి రాక పంటలు తెగుళ్ల సోకి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం..

మొదటి పేజీ తరువాయి భాగం

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చినట్లు తెలియజేశారు. నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యం ఇచ్చేందుకు యునైటెడ్ ఇండియా వారు ఒప్పందం చేసుకున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యే మెఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాను ఏ శాసనసభ్యులు అభివృద్ధి చేయని విధంగా అభివృద్ధి చేస్తున్నానని ఈ ఒక్కరోజే దాదాపు రూ. 136 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు అమృత్ 2.0 పథకం కింద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో అభివృద్ధి చేసిన పనులకు ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహశీల్దార్ రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి కార్యనిర్వాక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీ రాజ్ ఇంజనీరు మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్,గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మొదటి పేజీ తరువాయి భాగం

జకినాలపల్లి గ్రామంలోని తుర్కచెరువుకి రూ.5కోట్ల74 లక్షలతో ఆయకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానన్నారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.17.8లక్షలు మంజూరయ్యాయని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు త్వరలోనే రూ.20 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఊర్కొండ మండలంలో ముచ్చర్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు రూ.54.3 లక్షలు, రాచాలపల్లిలో రోడ్డు పనులకు రూ.2 కోట్లు, గుండ్లగుంటపల్లిలో అంగన్వాడి భవన నిర్మాణానికి రూ.12 లక్షలు, ఇప్పపాడ్‌లో సీసీ రోడ్డు పనులకు రూ.17.8 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు మండలంలోని లబ్ధిదారులకు జూన్ నుండి నవంబర్ వరకు 4732మంది మొత్తంగా 39లక్షలు బిల్లును ప్రభుత్వం చెల్లించిందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో జూన్ నుంచి నవంబర్ వరకు 200 ఉచిత యూనిట్ల కరెంటు ఇప్పటివరకు 54,328 మంది లబ్ధిదారుల మొత్తంగా రూ.8.65 కోట్ల బిల్లును ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మందికి మొత్తంగా రూ.259 కోట్ల రుణమాఫీ అయ్యిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే మొత్తంగా రోడ్ల నిమిత్తం పదేళ్లలో రూ.93 కోట్లు తీసుకొస్తే, నేను మొదటి సంవత్సరంలోనే రూ.153 కోట్లు తీసుకొచ్చానని తెలిపారు. మొదటి సంవత్సరంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధి పనులకు విచ్చేసిన ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, మండల కార్యనిర్వహక అధ్యక్షుడు ధ్యాప నిఖిల్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ నాయక్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి సమీ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదినారాయణ,నాయకులు అయూబ్ పాష,తిరుపతి రెడ్డి,అనిల్ రెడ్డి, వాహిదొద్దీన్,మనోహర్ రెడ్డి, కైసర్, షాకేర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన పాఠశాల కూల్చివేత

**స్పందించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే .. త్వరలో నూతన భవనానికి భూమి పూజ**

**బిజినేపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** శిథిలావస్థకు చేరిన పాఠశాలతో ఖిఆరు బయట పాఠాలు ఖినేర్చుకుంటున్న విద్యార్థులు సమస్యలపై వచ్చిన వార్త దినపత్రికలో కథనానికి స్పంద న రావడంతో కొరుకొండ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కారుకొండ గ్రామంలో ప్రాథమి కోన్నత ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి నూతన పాఠశాల భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. త్వరలోనే పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్, ఖలీల్ తెలిపారు. గతంలో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు ఈ పాఠశాలలో సుమారుగా 100 మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠ శాలకు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా పాఠ శాల భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో తరచూ తరగతి గదుల్లో పైకప్పు పెచ్చులు ఊడి విద్యార్థులపై పడేవి. చిన్నపాటి వర్షం పడితే చాలు వర్షం నీరంతా తరగతి గదుల్లోకి చేరి విద్యార్థుల పుస్తకాలు తడిసిపోతున్నాయి. గత వర్షాకాలంలో భారీగా వర్షాలు కురవడంతో గోడలన్నీ పూర్తిగా తడిచిపోయి ప్రమాదరకంగా మారాయి. పాఠశాలలో ఎప్పుడు ఏంజరుగుతుందో అని అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఆందోళన చెందారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు ముందస్తు చర్యలో భాగంగా విద్యార్థులకు చెట్లకింద పాఠాలు బోధించారు వరండాలో ఒక తరగతి, చెట్టు కిందమరో రెండు తరగతులను నిర్వహిస్తూ పాఠశాలను కొనసాగించారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల కూల్చివేతతో స్థానికంగా ఉన్న రైతు వేదికలో తాత్కాలికంగా పాఠశాలను కొనసాగిస్తున్నట్లు హెచ్‌ఎం రామకృష్ణ తెలిపారు.



శిథిలావస్థకు చేరిన పాఠశాలను కూల్చివేస్తున్న దృశ్యం



ఆరుబయట పాఠాలు..

శిథిలావస్థలో కారుకొండ ప్రభుత్వ పాఠశాల

బిజినేపల్లి,ఆగస్టు 08 ప్రభాతవార్త మండలంలోని కారుకొండ గ్రామంలో ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు ఈ పాఠశాలలో సుమారుగా 100 మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలకు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో తరచూ తరగతి గదుల్లో పైకప్పు పెచ్చులు ఊడి విద్యార్థులపై పడుతున్నాయి. చిన్నపాటి వర్షం పడితే చాలు వర్షం నీరంతా తరగతి గదుల్లోకి చేరి విద్యార్థుల పుస్తకాలు తడిసి - మిగతా 4లో..

శిథిలావస్థకు చేరిన కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాల

ఆరుబయట పాఠాలు.. పేరుతో వచ్చిన వార్త కథనం

## భూత్పూర్‌లో ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్ఠాపనలు

మొదటి పేజీ తరువాయి భాగం

గ్రామదేవతలైన పోచమ్మ, కర్రెమ్మ,కోట మైసమ్మలతో పాటు శ్రీఅంజనేయస్వామి,శ్రీమునిరంగ స్వామి ఆలయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభా లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,టి మురళిధర్‌గౌ డ్,సత్తూర్ అశోక్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మనెమోని సత్యనారాయణ, వడ్ల బ్రహ్మయ్య, మేకల సత్యనారాయణ,గడ్డం యాదయ్య గడ్డం ప్రేమకుమార్,సత్తూర్ సురేష్‌గౌడ్,గొడుగు వెంకట రాజు, పులగుర్ల మల్లేష్,గడ్డం రాములు,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,మండి ఆటో వెంకటయ్య,దాసరి విఠల్‌దాస్ వెంకటేష్,సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ కృష్ణయ్యగౌడ్,సత్తూర్ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,లిక్కి నవీన్‌గౌడ్,లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్,టి గోవర్ధన్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజార్ పరుశురాం, నాగిరెడ్డి,పవన్,గడ్డం శ్రీనివాసులు, యాదయ్య(జగన్)లతో పాటు బీజేపి నుంచి సుదర్శన్‌రెడ్డి,గంగాపురం రవీందర్,చీపుర్ల భీంసేన్,చీపుర్ల తిరుపతయ్య పాల్గొన్నారు.



ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు
నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**పోచమ్మకు ఘనంగా బోనాలు**

భూత్పూర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన గుడి,నూతనంగా ప్రతిష్టించిన పోచమ్మతల్లికి పట్టణంలోని మహిళలు,బాలికలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. మహిళలు,బాలికలు బారులు తీరి బోనాలతో కిలోమీటరు మేర అమ్మవారికి బోనం సమర్పించారు. డప్పుల దరువులు,భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాలతో మంగళకరమైన బోనాలు అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చు కున్నారు. గ్రామదేవతల ప్రతిష్టాపనలు,ధ్వజ స్తంభారోహణలతో గడిచిన మూడ్రోజులుగా భూత్పూర్ పట్టణంలో కోలాహలంతో పాటు పండుగ వాతావరణం నెలకొందని చెప్పాలి.



గ్రామ దేవత పోచమ్మతల్లికి బోనం సర్పించేందుకు బారులు తీరిన మహిళలు